# కొడంగల్‌లో కాంగ్రెస్ గెలుపు

## సంబురాలు చేసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



రేవంత్‌రెడ్డి తరఫున గెలుపు పత్రాన్ని అందుకొంటున్న ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి

కొడంగల్, డిసెంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి 33 వేల 214 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి 78,847 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి లక్షా 12వేల 061ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్ నుంచి కూడా కాంగ్రెస్ ముందంజలో ఉండి మెజారిటీని సాధించింది. కొడంగల్ పరిధిలో పోలైన ఓట్లు మొత్తం 1,19,940 కాగా 1165పోస్టల్ ఓట్లు ఉన్నాయి. ఓట్ల లెక్కింపులో 14 టేబుల్స్‌లో 20 రౌండ్లో ఓట్లను లెక్కించారు.

| రౌండ్స్ | బీఆర్‌ఎస్ | కాంగ్రెస్ | లీడ్ |
|---|---|---|---|
| మొదటి | 4,138 | 5,503 | 1,365 |
| రెండవ | 7,838 | 10,351 | 2,513 |
| మూడవ | 3,228 | 5,113 | 1,885 |
| నాల్గవ | 3,840 | 5,129 | 1,289 |
| ఐదవ | 3,401 | 3,546 | 145 |
| ఆరవ | 4,717 | 5,301 | 584 |
| ఏడవ | 4,349 | 6,150 | 1,801 |
| ఎనిమిదవ | 4,128 | 5,264 | 1,136 |
| తొమ్మిదవ | 3.547 | 6,254 | 2,707 |
| పదవ | 3,519 | 5,467 | 1,948 |
| పదకొండవ | 2,695 | 5,986 | 3,291 |
| పన్నెండవ | 3,984 | 5,593 | 1,609 |
| పదమూడువ | 3,641 | 5.656 | 2,015 |
| పద్నాగవ | 3,749 | 5,457 | 1,708 |
| పదహేనవ | 3,451 | 4,951 | 1,500 |
| పదహారవ | 4,023 | 5,649 | 1,626 |
| పదహేడవ | 4,064 | 5,528 | 1,464 |
| పద్దెనిమిదవ | 3,870 | 6,474 | 2,604 |
| పంతొమ్మిదవ | 4,556 | 5,668 | 1,112 |
| ఇరవైవ | 2,109 | 3,021 | 912 |
| | 78,847 | 1,12,061 | 33214 |

# తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి విజయం



విజయ చిహ్నం చూపిస్తున్న రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఆదివారం పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఓట్ల లెక్కింపు నేతల మధ్య హోరాహోరి పోటి నించింది. తాండూరు నియోజక వర్గానికి సంబంధించి 20 రౌండ్లలో 1,73,751 ఓట్లు లెక్కించగా బీఆర్ ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి 77,763 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డికి 83,684 ఓట్లు వచ్చాయి. 570 ఓట్లు నోటాకు పడ్డాయి. మిగితా వారికి 11,724 ఓట్లు వచ్చాయి. 1502 పోస్టల్ బ్యాల్ ఓట్లకు గాను కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డికి 978, బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి 316 ఓట్లు వచ్చాయి. 28 ఓట్లు రిజెక్టు కాగా 22 ఓట్లు నోటాకు వచ్చాయి. మిగతా వారికి 158 ఓట్లు వచ్చాయి. మొత్తం మీద కాంగ్రెస్ అభ్యర్థి బు య్యని మనోహర్‌రెడ్డి 6583 ఓట్ల మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డిపై విజయం సాధిం చారు. దీంతో తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు సంబు రాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ విజయంతో నేతలు స్వీట్లు పంచి పెట్టారు. పలు చోట్ల పటాకులు పేల్చి సంబురాలు నిర్వహించారు.

# పరిగి ఎమ్మెల్యేగా రామ్మోహన్‌రెడ్డి

## 22,481 ఓట్ల మెజారిటీతో విజయం



రామ్మోహన్‌రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి విజయకుమారి

పరిగి, డిసెంబర్ 3: పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి టి. రామ్మోహన్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి, బీఆర్‌ఎస్ అభ్యర్థి కె.మహేశ్‌రెడ్డిపై 22,481 ఓట్లతో విజయం సాధించారు. పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ స్టేషన్లు ఉండగా పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఆదివారం 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి టి.రామ్మోహన్‌రెడ్డికి 96,284 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డికి 73,803 ఓట్లు రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి 22,481 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి బూనేటి మారుతీ కిరణ్‌కు 16,118 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ఆనంద్‌కు 2,093 ఓట్లు, పాత్లావత్ గట్యానాయక్‌కు 1,061 ఓట్లు, భాస్కర్ బేగరికి 158 ఓట్లు, మంగలి నరేశ్‌కు 262 ఓట్లు, మహ్మద్ సలీంకు 199 ఓట్లు, మహేశ్‌రెడ్డి బర్రెడ్డికి 2,176 ఓట్లు, బి.శ్రీశైలం యాదవ్‌కు 930 ఓట్లు, దూదేకుల గౌస్‌కు 503 ఓట్లు, బేరి రాంచందర్‌యాదవ్‌కు 360 ఓట్లు, జి.మల్లేశంగౌడ్‌కు 733 ఓట్లు, ముకుంద నాగేశ్వర్‌కు 1,388 ఓట్లు, బి. రాఘవేంద్రకు 571 ఓట్లు, నోటాకు 1110 ఓట్లు వచ్చాయి. 22 రౌండ్ల వారి గా పరిశీలిస్తే వరుసగా కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డికి 4,713, 5,201, 4,795 , 4,788 , 4,293 , 4,627, 4,390, 4,851 , 3,866, 3,664, 3,937, 3,813 , 3,992 , 4,677 , 4,830 , 4,717, 4,451, 4,554 , 4,320 , 3,823 , 4,316, 3,666 ఓట్లు వచ్చాయి. అలాగే బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డికి రౌండ్లవారీగా 3,988, 3,641 3,981, 3,760 , 2,797, 3,422 , 2,799, 2,740, 3,0 67, 2,723 , 2,481 , 3,255, 3,538 , 3,727, 4,018, 3,117 ఓట్లు, 3, 556 , 3,750 , 3,422 , 3,345 , 3,706 , 2,970 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 2,932 ఉం డగా వాటిలో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డికి 1899 ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి కె.మహేశ్‌రెడ్డికి 424 ఓట్లు, బీజేపీ అభ్యర్థి బూనేటి మారుతీ కిరణ్‌కు 479 ఓట్లు వచ్చాయి. 45 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి. రామ్మోహన్‌రెడ్డికి రిటర్నింగ్ అధికారి ఎ.విజయకుమారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన రామ్మోహన్‌రెడ్డి అనంతరం పరిగి పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తాం: రోహిత్‌రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి

తాండూరు, డిసెంబర్ 3: అధికారం, పదవులు ఎవరికి శాశ్వతం కాదు... రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు. స్వల్ప మెజార్టీతో ఓడిపోయాం క్యాడర్ నిరాశ చెంద వద్దన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని చెప్పారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళతామన్నారు. ఓటమికి కారణాలు విశ్లేషించుకుంటామని తెలిపారు. గోడకు కొట్టిన బంతిలా మళ్లీ పుంజుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు.



మహేశ్వరం నియోజకవర్గంలో విజయం సాధించిన సబితాఇంద్రారెడ్డిని కలిసిన జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్

# వికారాబాద్ కాంగ్రెస్ కైవసం



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు, కార్యకర్తలు

వికారాబాద్, డిసెంబర్ 3: వికారాబాద్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ఘన విజయం సాధించారు. ఆది వారం పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయా పార్టీల నేతల మధ్య ఓట్ల లెక్కింపు హోరాహోరి సాగింది. వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి 21 రౌండ్లతో పాటు పోస్టల్ బ్యాలెట్‌లను ఎన్నికల అధికా రులు లెక్కించారు. మొదటి రౌండ్‌లో బీఆర్‌ఎస్‌కు 3,879 ఓట్లురాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 3,274 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ పై 605 ఓట్ల మెజార్టీతో బీఆర్‌ఎస్ ఆధిక్యత సాధించింది. 2వ రౌండ్ నుండి 5వ రౌండ్ వరకు బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ స్వల్ప ఆధిక్యంతో ముందంజలో ఉంది. ఆరో రౌండ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పై 440 ఓట్ల మెజార్టీ సాధించింది. 7వ రౌండ్ నుంచి 21వ రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ బీఆర్‌ఎస్ పై ఆధిక్యత సాధించింది. 21 రౌండ్‌లు, పోస్టల్ బ్యాలెట్ ముగిసే సరికి బీఆర్‌ఎస్ పార్టీకి 73,806 రాగా, కాంగ్రెస్ పార్టీకి 86,478 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ 12,672 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. బీజేపీ పార్టీ అభ్యర్థి పెద్దింటి నవీన్‌కుమార్‌కు 7,127 ఓట్లు వచ్చాయి. దీంతో వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబురాలు, విజయోత్సవ ర్యాలీలు చేసుకున్నారు. పలు చోట్ల పటాకులు, స్వీట్లుతో సంబురాలు జరుపుకున్నారు.



వికారాబాద్ కౌంటింగ్ కేంద్రంలో ఓట్లను లెక్కిస్తున్న అధికారులు